అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 24 జనవరి 2023 పేజీలు : 04

## పరిటాల రవీంద్ర 18వ వర్ధంతికి

# వెంకటాపురంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు

- వర్ధంతి నిరాడంబరంగా జరగాలని భావించినా తరలివస్తున్న జనం - అభిమానులు, కార్యకర్తలు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు
- ఘాట్ వద్ద పెద్దఎత్తున ఏర్పాట్లు, భోజన సౌకర్యం - ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన పరిటాల శ్రీరామ్




పూజ చేస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం




**రామగిరి, జనవరి 23 ప్రభాతవార్త**

మాజీ మంత్రి, దివంగత నేత పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమం మంగళవారం జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్, రవి తనయుడు పరిటాల శ్రీరామ్ పర్యవేక్షించారు. ఈ ఏడాది వర్ధంతి నిరాడంబరంగా నిర్వహించాలని భావించినా, రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి రవి అభిమానులు, కార్యకర్తలు భారీ స్థాయిలో వస్తున్నట్టు సమాచారం రావడంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో రవిఘాట్ వద్ద భారీ అలంకరణలు చేస్తున్నారు. మరోవైపువివిధ ప్రాంతాల నుంచి జనం వస్తున్న నేపథ్యంలో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా పరిటాల రవీంద్ర మనుమరాలు, శ్రీరామ్‌కుమార్తె చి అమైరా రవీంద్ర చేతుల మీదుగా పూజ చేసి భోజన ఏర్పాట్లను ప్రారంభించారు. శ్రీరామ్ ఈ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. మంగళవారం ఉదయమే రవి కుటుంబ సభ్యులు, అభిమానులు ఘాట్ వద్ద నివాళులు అర్పించనున్నారు. ఆ తర్వాత వచ్చే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘాట్‌ను సందర్శించి నివాళులు అర్పించేలా ఏర్పాట్లు చేశారు.

## ఓ యువతిపై కస్సుమన్న

# ఖాకీ క్రౌర్యం

- దిశ చట్టానికి తూటా పేల్చిన పోలీసు తుపాకి
- కాపాడాల్సిన పోలీసులే కాటేయడానికి ప్రయత్నించిన వైనం
- జరిగిన సంఘటనపై శకుని పాచికలు వేసిన పోలీసు అధికారులు

**కదిరి, జనవరి 23 ప్రభాతవార్త**

కదిరి పట్టణంలో ఓ యువతిపై కాకీ క్రౌర్యం కట్టలు తెంచుకుని కాలనాగులా బుసకొట్టింది. దిశ చట్టానికి పోలీసే తూటా పేల్చింది. కాపాడాల్సిన పోలీసే కాటేయడానికి ప్రయత్నించడం పట్ల ఔరా అని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. మహిళల మానప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వారిని భక్షించడానికి ప్రయత్నించిన ఘనత కదిరి పట్టణంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఆదివారం అర్ధరాత్రి కదిరి పట్టణంలోని వైఎస్ఆర్ నగర్‌కు చెందిన ఓ ఉన్నత వర్గానికి చెందిన యువతి పోలీసు కాటు నుంచి తృటిలో తప్పించుకుంది. అనారోగ్యంతో మంచానపడ్డ తల్లికి అర్ధరాత్రి సమయంలో మెడిసిన్ తీసుకుని రావడానికి 12 గంటల సమయంలో బయటికి రావాల్సి వచ్చింది. తన తండ్రి ఇతర పనుల నిమిత్తంత ఇంటిలో లేని సమయంలో విధి లేని పరిస్థితిలో తన తల్లి నుంచి అనారోగ్యం నుంచి దూరం చేయడానికి మెడిసిన్ తీసుకురావడానికి స్టేట్ బ్యాంకు సమీపంలోని అపోలో మెడికల్ షాపు వద్దకు వచ్చి మందులు కొనుగోలు చేసుకుంది. అనంతరం ఇంటికి బయల్దేరి వెళ్తున్న సమయంలో బస్టాండ్ ప్రాంతంలో నైట్ డ్యూటీ చేస్తున్న కానిస్టేబుల్, ఓ హోంగార్డు ఉన్నారు. అయితే సదరు హోం గార్డు ఆ యువతిని నిలదీసి అర్ధరాత్రి సమయంలో ఎక్కడికి వెళ్లి వస్తున్నావు అని అడిగి, ఈ సమయంలో మీకు ఏం పని అంటూ ఆమెను బెదిరించి, నీ కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయంటూ ఆమెను ద్విచక్ర వాహనంలో ఎక్కించుకుని తొలుత నిజాంవలి కాలనీ శివారు ప్రాంతాలకు తీసుకెళ్లారు. అక్కడ అతనికి అదను కుదరక తిరిగి మళ్లీ కుమ్మరవాండ్లపల్లి సమీపంలోని రైల్వే బ్రిడ్జి వద్ద ఇండేన్ గ్యాస్ కంప చెట్ల గుబురులోకి తీసుకెళ్లి ఆమెపై అసభ్యకరంగా ప్రవర్తించారు. అప్పటి వరకు ఆ వయుతి జరుగుతున్నదేమిటో తెలియక ఒకింత భయానికి గురైంది. అనంతరం తెప్పరిల్లుకుని గట్టిగా కేకలు వేయడంతో సదరు హోంగార్డు ఆమెను వదిలి పెట్టి పారిపోయాడు. ఆ యువతి బ్రతుకు జీవుడా అంటూ అక్కడి నుంచి ఒక కిలోమీటరు నడుచుకుంటూ జీమాన్ సర్కిల్‌కి వచ్చింది. అనంతరం హుటాహుటిన బంధువులకు, తన మేనమామకు సమాచారం అందించింది. అనంతరం వారు పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వగా అక్కడికి ఓ బాధ్యత కలిగిన ఎఎస్ఐ హుటాహుటిన అక్కడికి చేరుకుని యువతిని ఇంటికి చేర్చారు. అయితే ఈ సంఘటన జరిగి 24 గటలు కావస్తున్నా సదరు హోం గార్డుపై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుండి పోయారు. ఇందుకు ప్రధాన కారణం ఆ హోంగార్డును రక్షించడానికి రాజకీయ ఒత్తిళ్లేనని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. మరీ ముఖ్యంగా ఈ సంఘటన జరిగిన అనంతరం హోం గార్డు తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తప్పించుకునేందుకు విశ్వప్రయత్నం చేసినట్లు తెలిసింది. చివరకు పట్టణ సిఐ స్పందించి యువతిని స్టేషన్‌కు పిలిపించి విచారించి ఎట్టకేలకు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

## ఇం'ధనం' కొలతల్లో

# చేతివాటం

- నిభందనల పేరుతో సిబ్బంది మోసాలు
- నాణ్యత, వసతుల పై తనిఖీలు ఎక్కడా..
- నిద్రమత్తులో పౌరసరఫరాల శాఖ

పెట్రోల్, డీజల్ ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలోనే రోజురోజుకి ఇం'ధనం' కొలతల్లో కూడా చేతివాటం 100స్పీడుకు మించి జరుగుతుంది. వాటర్ క్యాన్, వివిధ వాటిల్లో పెట్రోల్, డీజల్ నింపకూడదూ...అనే నిభందనకు అడ్డుగా ఈ ఇందన కేంద్రాల సిబ్బంది బహిరంగంగానే మోసాలు కొనసాగిస్తున్నారు. మరో వైపు నాణ్యత లోపించిన ఇదనంతో, మీటరుని చూపించి తక్కువ కొలతలు, ఉచిత సేవలను ఉట్టికెక్కించేసినప్పటికి అడ్డుకట్ట వేయాల్సిన పౌరసరఫరాల శాఖ మాత్రం నిద్రమత్తులో నిద్రిస్తుంది.




**అనంతపురం కలెక్టరేట్,జనవరి 23, ప్రభాతవార్త.**

సామాన్య మానవుడికి నిత్యఅవసరలతో పాటు పెట్రోల్, డిజల్ కూడా ప్రాముఖ్యమైనవి, సగటు మనిషి జీవించాలంటే గాలి, నీరు, అహారంతో పాటు ద్విచక్రవాహనం కూడా ఒకటైపోయింది. సామాన్యుడికి వెన్ను విరిచేలా పెట్రోల్, డీజల్ ధరలు గత సంవత్సరం నుంచి విపరీతంగా పేరిగినప్పటికి వాహానదారులకు తప్పదన్న విధంగా బతుకు బండిని నెట్టుకొస్తున్నారు. పేరుగుతున్న ధరలతో పాటు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు కూడా పెంచేశారనే చెప్పవచ్చు. పెరిగిన ధరలతో ఇందన కేంద్రాల సిబ్బంది కోలతల్లో చేతివాటం చూపేడుతున్నరనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందన కేంద్రాలు పెట్రోల్, డీజల్‌ను వినియెగదారులకు నాణ్యతంగా అందిసున్నారో..లేదో అని చూడాల్సిన శాఖ మాత్రం నిద్రమత్తులో నిద్రిస్తున్నట్లు వినియెగదారులు, ప్రజలు బహిరంగానే చర్చించుకుంటున్నప్పటికి అధికారులు మాత్రం ఇందన కేంద్రాల వైపు కన్నెత్తి చూసిన పాపానపోలేదు. జిల్లా వ్యాప్తంగా 200పైగా ఇందన కేంద్రాలున్నప్పటికి కేంద్రాలల్లో ఉన్న సిబ్బంది చూపిస్తున్న చేతి వాటానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. అనంత నగరం పరిధి చుట్టుప్రక్కల దాదాపు 30కు పైగా ఇందన కేంద్రాలున్నాయి. కొన్ని కేంద్రాల్లో ఇందనం కొలతలు ప్రకారంగా లీటరు నింపాల్సిన పేట్రోల్, డీజల్‌ను 950యం.ల్ నింపడంపై వినియెగదారులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికి చర్యలకు వెనుకాడటంతో ఇందన కేంద్రాల యజమానుల నుంచి నెలనెల మూడుపులు ముదుతున్నాయని విశ్వశనీయ వర్గల సమాచారం. ఇందన కేంద్రాలల్లో వినియోగదారులకు అందించాల్సిన ఆరు ఉచిత సేవలు మరుగున పడిపోయినప్పటికి అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహారిస్తున్నారు. పెరిగిన, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పన్నుల రూపంలో సామాన్యుడితో లీటరు పై అధనంగా ట్యాక్స్‌ల రూపంలో చెల్లిస్తున్నప్పటికి నాణ్యత, కోలతలు, వసతులు ఎక్కడ కూడా కనిపించడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

ఒక లీటరు ఇందనానికి అధనంగా 31 శాతం పైగా వినియోగారులు వివిధ పన్నుల రూపంలో చెల్లిస్తున్నారే తప్పా...వాహానదారులకు మాత్రం అందించాల్సిన నాణ్యతను గల ఇందనాన్ని అందించడంలో ఇందన కేంద్రాల యజమానులు విఫలం చెందుతున్నారనే చేప్పవచ్చు. నాణ్యత లోపంతో అనేక వాహానాలు రిపేరి షేడ్లకు త్వరగానే చేరుతున్నాయి. ఇందన నాణ్యత లోపం, కోలతలు, వసతులు అందించడం పై తనిఖీ చేయాల్సిన అధికారులు మాత్రం విధులు నిర్వహిస్తున్నారే తప్పా..తీసుకున్న భాద్యతలకు న్యాయం చేయలేకపోతున్నారనే చెప్పవచ్చు. అంతే కాదు నగరంలో కొన్ని ఇందన కేంద్రాల్లో పెట్రోల్, డీజల్ నింపే య oత్రం సరిగా పని చేయనప్పటికి వాటిపైన చర్యలు తీసుకోవడంలో అధ్కికారులు అలసత్వమా...నెలనెలా ఇందన యజమానుల నుంచి వచ్చే ముదుపులే అన్న విషయం వాహానదారులకి ఇట్టే అర్థమవుతుంది.

## వైకాపా పాలనకు

# రోజులు దగ్గర పడ్డాయి

**- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు**

**అనంతపురం అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన వికృత విన్యాసాలతో ప్రజాస్వామ్యాన్ని హేళన చేస్తున్నాడని మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. సోమవారం అనంతపురంలో ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైసీపీ ప్రభుత్వం రాజకీయ కుట్రతోనే చంద్రబాబు రోడ్‌షోలు, బహిరంగ సభలను అడ్డుకోవడం కోసమే జిఓ నెంబర్ 01 తీసుకొచ్చిందన్నారు. జగన్ పిచ్చి చేష్టలతో బ్రిటీష్ కాలం నాటి చట్టాలు తీసుకొచ్చి, లోకేష్‌బాబు పాదయాత్రకు షరతులు విధించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు కన్నెర్ర చేసి ఉంటే జగన్‌రెడ్డ వేల కిలోమీటర్ల పాదయాత్ర చేయగలిగేవాడా అంటూ కాలవ మండి పడ్డారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరించే విధంగా ఉన్న ఒకటో నెంబర్ జీవో అమలును తాత్కాలికంగా కోర్టు నిలువరించిందన్నారు. జనవరి 27న లోకేష్‌బాబు తలపెట్టిన పాదయాత్రను ఆపాలని రాజకీయ దురుద్దేశ్యంతో జగన్‌రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నాడన్నారు. ప్రతిపక్షాల గొంతు నులపడం ప్రశ్నిస్తే కేసులు పెట్టడమే జగన్‌రెడ్డి విధిగా మారిందన్నారు. లోకేష్ పాదయాత్ర స్వేచ్ఛగా, ప్రశాంతంగా ప్రజల మద్దతుతో చేసుకునే విధంగా రాష్ట్ర డిజిపి బేషరతుగా ప్రకటన విడుదల చేయాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పోలీసులు, వైసీపీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్రను కార్యకర్తల బలం, బలగంతో కచ్చితంగా చేసి తీరుతామని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు.



మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

# అద్వితీయం ఆదిదేవుని ఆలయ నిర్మాణం

- ప్రత్యేక ఆకర్షణగా 24 రాతిస్తంభాలు - నేటి నుండి విగ్రహప్రతిష్ఠ వేడుకలు



నూతన ఆలయం ఇదే



నర్మదానదిలో స్వయంభూ శివలింగం

**హిందూపురం, జనవరి 23 ప్రభాతవార్త**

ఆది అంతం లేని ఆదిదేవునికి అద్భుత రాతికట్టడ ఆలయ నిర్మాణంతో తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు హిందూపురం ప్రజలు. పట్టణంలోని త్యాగ రాజనగర్‌లో దశాబ్దన్నర కాలం క్రితం చిన్నగా నిర్మితమైన శివాలయం స్థానంలో దాదాపు 2 కోట్ల వ్యయంతో పునర్నిర్మాణం పనులను పూర్తిచేశారు. ఉమనర్మదేశ్వర దేవాలయం నామకరణం చేసి 24 స్తంభాల రాతికట్ట డాలను నిర్మించారు. మధ్యప్రదేశ్‌లోని నర్మదానదిలో స్వయంభూ లభించిన మూడున్నర అడుగుల అర్ధనారీశ్వర శివలింగాన్ని ఇక్కడ ప్రతిష్ఠించనున్నారు. అదేవిధంగా అదే ప్రాంతంలో తీసుకున్న ద్వాదశ జ్యోతిర్లింగాలు, 108 బాణా లింగాలను ఇక్కడ ప్రతిష్ఠించనున్నారు. మంగళవారం నుండి అత్యంత వైభవంగా ప్రతిష్ఠాపన వేడుకలను జరిపేందుకు ఆలయ కమిటీ, అర్చకులు సన్నాహాలు పూర్తి చేశారు. అంతేకాకుండా తెలంగాణలోని యాదాద్రిలో ఆల యాన్ని అద్భుతరీతిలో నిర్మించిన శిల్పి జ్ఞానేశ్వరాచారి ఈ ఆలయంలో నిర్మించిన రాతిస్తంభాలపై తన శిల్ప కళా నైపుణ్యంతో అద్భుతరీతిలో తీర్చిదిద్దారు. హిందూపురంలోనే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కడాలేని రీతిలో రాతిస్తంభాలతో భారీ ఎత్తున శివాలయాన్ని నిర్మించడం ఇక్కడి ప్రత్యేకత. సిద్ధి, బుద్ధి సమేత వినాయకుడు, వల్లీదేవసేన సమేత కుమార స్వామి లకు ఆలయం ముందు భాగంలో ఉపాలయాలను అందంగా ఏర్పాటు చేశారు.

ఊహించిన దానికంటే హిందూపురం పరిసర ప్రాంతాల ప్రజలు ఆలయం నిర్మాణానికి ముందుకు వచ్చి విరాళాలు అంద చేశారు. దాదాపు రెండేళ్లకు పైగా అలయ కమిటీ ప్రతినిధులు తమ దైనందిక కార్యక్రమంగా ఆలయ నిర్మాణం పనులు స్వీకరించి పట్టు దలతో అందంగా ఏర్పాటు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆలయ అర్చకులు నిస్వార్థంగా 16 ఏళ్లుగా ఈ ఆలయంలో శివార్చన చేస్తూ నూతన ఆలయ నిర్మాణంలో కమిటీతో కలిసి పని చేయడం స్ఫూర్తిదాయకంగా చెప్పవచ్చు. మహాశివునికి ఎంతో ప్రీతిక రమైన మాఘ మాసంలో నూతన ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. ఈ నెల 24న ఉమానర్మదేశ్వరుల విగ్రహప్రతిష్ఠాపన, తదుపరి హోమాలు, ప్రత్యేకపూజలు, అభిషేకాలు ఈ నెల 26 వరకు నిర్వహించనున్నారు. పిలిస్తే పలికే దైవంగా పేరొం దిన మహాశివుని నూతన ఆలయం సందర్శనకు భక్తులు భారీ ఎత్తున తరలిరానున్నారు.



02ATP27_02ATP27.qxd 23-01-2023 PM 09:52 Page 1



# అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేద్దాం

## - ఉమా మహేశ్వరనాయుడు



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :** అరాచకాలు అక్రమాలు దోపిడి దౌర్జన్యాలతో పాలిసుత్నున్న వైసీపీ ప్రభుత్వాన్ని భూ స్థాపితం చేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్దం కావాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు పిలుపునిచ్చారు. అనంపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం మండలం పిటి ఆర్‌పల్లి తాండా గ్రామ పంచాయితీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రచ్చకట్ట వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఉమా మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థిక మాంధ్యంతో కుదేలవుతోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఈ రాష్ట్రాన్ని వైకాపా ప్రభుత్వం నిలబెట్టిందన్నారు. ఆర్థిక కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చున్నారు. రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చేసి ప్రతి ఒక్కరి నెత్తిమీద అప్పులు మూటను నెత్తిన పెట్టిన ఘనత జగన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు చీదరించుకునే స్థాయికి ప్రభుత్వం దిగజారిపోయిందన్నారు. టిడిపి విజయానికి విజయకేతనం ఎగురవేస్తూప్రజలందరూ ఏకమై వైసీపీని తరిమికొడుతూ వైసీపీని బంగాళా ఖాతంలో కలిపేందుకు సిద్దంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



నారా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :** కళ్యాణదుర్గం టిడిపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు శర్మస్, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేషులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ యువత ఆకాంక్షలకు ప్రతిరూపం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాక్షలు ఘనంగా నిర్వహించి కార్యకర్తలు, నాయకులు ఏర్పాటు చేసిన కేకును టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు తినిపించారు. అనంతరం వెంకటేశ్వరస్వామి ఆలయంలో లోకేష్‌బాబు జన్మదినం, యువగళం పేరిట ఈ నెల 27వ తేదిన జరగబోయే పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్జి శివశంకర్, రాష్ట్ర మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డికె రామాంజినేయులు, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి రమేష్, అనంతపురం పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వాల్మీకి ప్రియాంక, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, గొర్ల గోవిందప్ప, ఊటంకి రామాంజినేయులు, మల్లిపల్లి నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి తలారి సత్తి, మాజీ ఎంపిటిసి రామాంజినేయులు, గడ్డం రామాంజినేయులు, మంజునాథరెడ్డి, పవన్ ట్రాక్ శ్రీనివాసులు, ఐదుకల్లు భాస్కర్, మోరేపల్లి రాము, దాసరి గోపి, మాజీ ఎంపిటిసి నారాయణపురం హనుమప్ప, కునే సాయినాథ్, గరుడపురంహనుమంతు,రామాంజినేయులు,పులికల్లు కొండన్న, మాబు, గోళ్లరాము,ఈరన్న, లోకేష్, మల్లికార్జున, లావణ్యకుమార్, మంజు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న తెలుగుతమ్ముళ్ళు

**బ్రహ్మసముద్రం జనవరి 23 ప్రభాతవార్త, :** మండల కేంద్రంలోమాజి మంత్రి వర్యులు నారాలోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కన్వీనర్ శ్రీరాము లు,మాజీ కన్వీనర్ రాయల్ మంజునాథ అధ్వర్యంలో మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు మండలకేంద్రంలోని ఎన్‌టిఆర్ విగ్రహంకు పూలమాలవేసి లోకేష్ జన్మదిన సందర్భంగా కేక్‌కట్‌చేసి సంభరాలు జరుపుకొన్నారు.

# ఎమ్మార్పిఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక



మండల నూతన ఎమ్మార్పిఎస్ కమిటీ సభ్యులు

**శెట్టూరు, జనవరి 23 ప్రభాతవార్త :** వండ్లలంలో ఎమ్మార్పిఎస్ నేత మందకృష్ణ మాదిగ, జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు వరాదిగ, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్‌మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పిఎస్ నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ హరి గోపాల్ మాదిగ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పిఎస్ 28 సంవత్సరాల ఉద్యమ చరిత్రను పోరాటాన్ని వివరించడం జరిగింది. రాబోయే రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణ కోసం యువకులు చదువుకున్న విద్యార్థులు ముందుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఎమ్మార్పిఎస్ జిల్లా కో కన్వీనర్స్ జయప్రకాష్ మాదిగ, సాకే గురుమూర్తి మాదిగ పాల్గొన్నారు. ఎమ్మార్పిఎస్ నూతన మండల కమిటీ అధ్యక్షులు తిప్పేస్వామి (శెట్టూరు) గౌరవ అధ్యక్షులు మారన్న (అనుంపల్లి) గౌరవ సలహాదారులు కరిడిపల్లి తిమ్మప్ప, ఉపాధ్యక్షులు ఎర్రబోరేపల్లి మహేష్, ఉపాధ్యక్షులు 2 అనుంపల్లి పాలాక్షి, అధికార ప్రతినిధి హెచ్.బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ మొలకలేడు చిరంజీవి, ప్రధాన కార్యదర్శి ఎం.సురేష్, కార్యదర్శి సురేష్, అనుంపల్లి సహాయ కార్యదర్శి వి.ధనుంజయ యాటకల్లు, ప్రచార కార్యదర్శి హుస్సేన్ బొచ్చుపల్లి, కోశాధికారి హనుమంతరాయుడు మాలేపల్లి, కార్యవర్గ సభ్యులు వన్నూరుస్వామి, రామాంజినేయులు, బి.తిప్పేస్వామి, వన్నూరుస్వామి, చిత్తూరు అదే విధంగా ఈ మండలంలో ఉన్నటువంటి కొంత మంది యువకులను నియోజకవర్గ స్థాయి కన్వీనర్లుగా, ఐదుకల్లు నాగార్జున, రామ్మూర్తి, యాటకల్లు నియోజకవర్గం ఇన్‌చార్జ్‌లు రామన్న ఆనంపల్లి వెంకటేషులు, చర్లపల్లి శివ కనుకూరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మార్పిఎస్ ఇన్‌చార్జ్ వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రమాకాంత్‌శర్మ మృతి అర్చకలోకానికి తీరనిలోటు



రమాకాంత్‌శర్మ భౌతికదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జనవరి 23 ప్రభాతవార్త :** ప్రముఖ పర్యాటక కేంద్రమైన లేపాక్షి వీరభ ద్రాలయం విశ్రాంత అర్చకులు, వేదబ్రహ్మ, బ్రహ్మశ్రీ రమాకాంత్‌శర్మ మృతి అర్చకలోకానికి తీరనిలోటని పలువురు పేర్కొన్నారు. దాదాపు 50 సంవత్సరాల కాలం ఆలయ అర్చకునిగా, ప్రముఖ యజుర్వేద పారాయణకుడిగా, వేదశాస్త్ర పండితునిగా పేరొందిన రమాకాంత్‌శర్మ యుజుర్వేదంలో పలువురు శిష్యులను తయారు చేశారు. యజుర్వేద ప్రయోగాల్లో ఎవరికి ఎలాంటి సందేహమున్నా క్షణకాలంలో నివృత్తి చేసేవారని రమాకాంత్‌శర్మ పేరు సంపాదించారు. సోమవారం ఉదయం రమాకాంత్‌శర్మ పార్థివదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు లేపాక్షి మండల కన్వీనర్ రామాంజినేయులు, బాలాజీ మనోహర్, ఆదిమూర్తి, షమీవుల్లాతో పాటు వందలాది మంది సందర్శించారు.

# అంగన్‌వాడీలకు ముఖ గుర్తింపు హాజరు నుండి వినహాయించండి



డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, జనవరి 23 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలకు, సహాయకులకు ముఖగుర్తింపు హాజరు నుండి మినహాయించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏపి అంగన్‌వాడి కార్యకర్తలు సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణమ్మ, కార్యదర్శి షమీరాబేగంలు మాట్లాడుతూ అంగన్‌వాడి కార్యకర్తలు, సహాయకులు కేవలం గౌరవవేతనాన్ని మాత్రమే ప్రభుత్వం నుండి తీసుకోవడం జరుగుతోందని అలాంటి తమకు ముఖ గుర్తింపు హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడికి హాజరయ్యే ప్రతి చిన్నారికి ఫోటో క్యాప్చర్ చేయాలని తమకు సమాచారం అందించారన్నారు. చిన్నపిల్లలకు ఫోటో గుర్తింపు పంపడం తమకు సమస్యాత్మకంగా మారిందన్నారు. కొన్ని సందర్భాల్లో చాలా ప్రాంతాల్లో నెట్‌వర్కు పనిచేయడం అలాంటి సమయంలో తాము ఎలా ముఖగుర్తింపు హాజరు అందించగలమని ఆందోళన వ్య క్తం చేశారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ప్రతి నెలా 5వతేదీలోపు గౌరవవేతనాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు. అదేవిధంగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ బిల్లులను, గ్యాస్ బిల్లులను, టిఎడిఎలను చెల్లించాలన్నారు. అదేవిధంగా అందరితో పాటు 62 సంవత్సరాల వరకు ఉద్యోగ పరిమితిని పెంచాలన్నారు. పదవీవిరమణ చేసిన తరువాత వేతనంలో 50 శాతం పెన్షన్‌గా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు గోవిందప్ప, పలువురు అంగన్‌వాడి కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

# స్వామి వారి కృపతో అన్నదాన కార్యక్రమం

**కుందుర్పి, జనవరి 13 ప్రభాతవార్త :** అన్నదాత సుఖీభవ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మివెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 26న వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు శ్రీ లక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవాలయం దగ్గర శ్రీ లక్ష్మి వేంకటేశ్వర అన్నదాన సేవా సమితి వారి ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించబడును. గత ఆరు సంవత్సరాలుగా ఈ అన్నదాన కార్యక్రమంనకు భక్తులు రైతులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు అన్ని వర్గాల వారు ధన ధాన్య వస్తు రూపంలో విరాళములు ఇచ్చి సహకరించారు. అదే విధంగా ఈ సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహించుటకు పెద్ద ఎత్తున ధన ధాన్య వస్తు రూపంలో విరాళాలు ఇచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని శ్రీ లక్ష్మివెంకటేశ్వరస్వామి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నామన్నారు.

# శ్రీలక్ష్మివేంకటేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవ కార్యక్రమాలు



పూజలందుకుంటున్న స్వామివారి మూల విరాట్

**కుందుర్పి, జనవరి 13 ప్రభాతవార్త :** కుందుర్పి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మరథోత్సవం కుందుర్పి గ్రామంలో సోమవారం స్వస్తిశ్రీ శుభకృత నామ సంవత్సరం మాఘశుద్ధ విధియ సోమవారం నుంచి 28 తేది వరకు శ్రీలక్ష్మివేంకటేశ్వరస్వామి రథోత్సవము నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 23న యాగశాల ప్రవేశం,నిత్యహోమం బలిహరణముఉత్సవము,24న మంగళ వారం నిత్య హోమం బలిహరణము, ఉత్సవము, సాయంత్రం 5 గంటల రథంపై కలశం ఉంచుట, బండమీద పల్లి రామస్తులచే సమారాధన , రాత్రికి 8 గంటలకు శ్రీ లక్ష్మివేంకటేశ్వర స్వామి కళ్యాణము జరుగును. 25న చవిత బుధవారం నిత్య హక్షమం బలిహరణము ఉత్సవ బ్రాహ్మణ సంఘం వారిచే ఆరాధన,సాయంకాలం హోమం బలిహరణము, ఉత్సవం, 26న పంచమి గురువారం ఉదయం రథంగ హోమం, మధ్యాహ్నం 12:25 గంటలకు బ్రహ్మ రథోత్సవం, రాత్రి 9 గంటలకు ధూళోత్సవం, ఆర్యవైశ్య సంఘం వారిచే సమారాధన, పానకాల పూజ, 27 షష్టి శుక్రవారం ఉదయము నిత్య హోమం, సాయంకాలం ఉత్సవము, పానకాల బండ్లు, బాలనాగమ్మ, నాటిక ప్రదర్శింపబడును. 28న సప్తమి శనివారం వసంతోత్సవం, ధ్వజారోహణము, రాత్రి దేవత ఉద్వాసన 12 గంటలకు మంగళ హారతిపై కార్యక్రమాలు జరుపబడును. కావున భక్తాదులు విచ్చేసి భగవత్ కృపకు పాత్రులు కావాలెనని ఆలయ ధర్మకర్త శ్రీ సత్యనారాయణ శాస్త్రి, గ్రామ సర్పంచు, మారుతీశ్వరి, రామమూర్తి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కోరుచున్నాము.

# యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి

## - ఆంజినేయస్వామి, దర్గా, చర్చిలో ప్రత్యేక పూజలు

**పెనుకొండ, జనవరి 23 ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 27న చేపట్టనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేపట్టారు. పెనుకొండ పట్టణంలో వెలసిన శ్రీ ఊరువాకిలి ఆంజినేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ కేకును కోసి లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బికె తేదేపా శ్రేణులు ర్యాలీగా బాబయ్య దర్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదే విధంగా చర్చిలో ప్రార్థన నిర్వహించి యువగళం పాదయాత్ర ఏ ఆటంకం లేకుండా విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కేక్ కట్ చేసిజన్మదిన వేడుకలు జరుపుకుంటున్న తేదేపా శ్రేణులు

# రహదారుల భద్రపాటించాలి...ఎస్.ఐ.



సమావేశంలో మాట్లాడుతన్న ఎస్.ఐ. రామకృష్ణారెడ్డి

**డి.హిరేహాళ్ జనవరి 23 ప్రభాతవార్త :** వాహనాల చోదకులు విధిగా రహదారుల భద్రతను పాటించి ప్రమాధాలను తప్పక పాటించాలని డి.హిరేహాళ్ పోలీస్టేషన్ ఎస్.ఐ. రామకృష్ణారెడ్డి సూచించారు. సోమవారం పోలీస్టేషన్ ఆవరణలో ఆటో, ట్రాక్టర్లు, మోటార్‌సైకిళ్ళ వాహనదారులతో రాయదుర్గం ఎంవీఐ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనాలను రోడ్డుపై వేగంగా నడపరాదని రహదారి సూచికలు పాటిస్తూ వెళ్ళాలన్నారు. రహ్డోపై వహనాలు నడిపే సమయంలో ఇతర వాహనదారులను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాలను అరికడుతూ వెళ్ళాలని అందరు ప్రాణాలు కాపాడు కోవాలని ఆయన తెలిపారు.

# క్రీడలతో ప్రతిభకు పదును



ఆటలను ప్రారంభిస్తున్న హెచ్.ఎం. కాంతరాజు

**డి.హిరేహాళ్ జనవరి 23 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రథిభను క్రీడల ద్వారా వెలికి తీసి ఆటలపై ఆశక్తిని పెంచడం ఉపాధ్యాయుల బాధ్యతని డి.హిరేహాళ్ మండలం హెచ్.సిద్దాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతరాజు తెలిపారు. సోమవారం ఆయన ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం కలసి పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల ఆలను ప్రారంభించారు. జనవరి 26 రిపబ్లిక్ డేను పురస్కరించుకుని విద్యార్థులకు కబడ్డి, కోకో, వాలీబాల్, రన్నింగ్‌రేస్, లాంగ్ జంప్, లాంటి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను విజేతలుగా ప్రకటించి బహుమతులు అందజేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా బృందం హనుమంతయాదవ్, పిఈటీ రామాంజనేయులు, హనుమంతరాయుడుయాదవ్, లత, హుమంతరాయప్ప పాల్గొన్నారు.



ఆటల పోటీల్లో విద్యార్థినిలు

# నాణ్యమైన భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనం రుచి చూస్తున్న ఎంపిడీఓ

**డి.హిరేహాళ్ జనవరి 23 ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని లేదంటే చర్యలు తప్పవని మద్యాహ్న భోజన ఏజన్సీ సభ్యులకు ఎంపీ డీఓ భాస్కర్‌బాబు హెచ్చరించారు. సోమవారం డి.హిరేహాళ్ మండలం నాగలాపురం గ్రామ సచివాలయం తనిఖీ అనంతరం ఆయన పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్యతో కలసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్దును పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం రుచి చూశారు. అనంతరం ఏజెన్సీ సభ్యుతో మాట్లాడుతూ మద్యాహ్న భోజనం తాయారీలో నాణ్యతలో రాజీ పడరాదని లేదంటే ఏజెన్సీని రద్దు చేస్తామని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బాగోగులను విచారించి మద్యాహ్న భోజనంలో న్యాణత లోపిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన విద్యార్థులకు చెప్పారు. ఈ పర్యటనలో బాగంగా పులకుర్తిలో నిర్మాణంలో ఉన్న సచివాలయం, ఆర్‌బీకే, చత్త తో సంపద తయారీ షెడ్డును తనిఖీ చేశారు.



చెత్త నుండి సంపద తయారీ కెంద్రం సదర్శించిన ఎంపీడీఓ

# రెండో రోజు కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



ఇంటింటికి వెళ్ల ప్రజలకు తెలియజేస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, జనవరి 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ వైకాపా ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డి రెండో రోజు కూడా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. వీరికి మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లిప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని వారి సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని కోరారు. వారి సమస్యలను వెంటనే మండలంలో పనిచేసే అధికారులు తీర్చాలని తెలిపారు. మన ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పనులకు ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యత కనపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, వైస్ ఎంపిపి పుష్పావతి, రేఖమ్మ, మండల కన్వీనర్ శ్రీనివాసులు, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ, మాజీ సర్పంచు రమేశ్వర్‌రెడ్డి, ఆవులన్న సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీనివాసులు, సర్పంచులు రామిరెడ్డి, రమేష్, పురుషోత్తం, సాలిబాయ్, పూలప్రసాద్, రాము, కిషోర్, వైఎస్ఆర్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువగళం విజయవంతం కావాలని సిద్ధేశ్వరస్వామికి పూజలు



సిద్ధేశ్వరస్వామికి పూజలు దృశ్యం

**అమరావురం, జనవరి 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హేమావతి హెంజేరు సిద్దేశ్వరస్వామి దేవాలయం నందు యువగళం కార్యక్రమాన్ని ఈనెల 27 నుంచి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ప్రారంభిస్తున్న దృష్టా హెంజేరు సిద్దేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. నారా లోకేష్ జన్మదినం సందర్భంగా బస్టాండ్ ఆవరణం నందు కెక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం నందు మండల టిడిపి అధ్యక్షులు గణష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, మాజీ సర్పంచ్ కుమారస్వామి, పంచాయతీ అధ్యక్షులు తిప్పయ్య, సినియర్ నాయకులు గొల్లమరన్నపల్లి రామచంద్ర,నిరంజన్, హనుమంతరాయ, ఎంపిటిసి ఓంకారస్వామి, మండల కార్యదర్శి జయరామప్ప కోఆర్డినేటర్ కృష్ణమూర్తి, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాల వితరణ



కమిటీ సభ్యులకు పుస్తకాలు అందచేస్తున్న వాసవిక్లబ్ సభ్యులు

**హిందూపురం, జనవరి 23 ప్రభాతవార్త :** వాసవిమాత ఆత్మార్పణం సందర్భంగా వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్‌డిజిఎస్ కళాశాలకు సోమవారం 35 వేల రూపాయల విలువగల పాఠ్యపుస్తకాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలకు అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో వాసవిక్లబ్ సభ్యులు దాసా సందేష్, కట్టా అమర్, దాసా గంగాధర్, కట్టా నాగార్జున, కళాశాల కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్, ప్రిన్సిపాల్ నాగేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహం ఏర్పాటుకు భారీ విరాళాలు



విరాళం అందచేస్తున్న దాతలు

**హిందూపురం, జనవరి 23 ప్రభాతవార్త :** పట్టణంలోని ధన్‌రోడ్డులోని శ్రీబైలాంజనేయస్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేయనున్న 27 అడుగుల ఏకశిల ఆంజనేయస్వామి రాతివిగ్రహం ఏర్పాటుకు సోమవారం పలువురు దాతలు విరాళాలను అందచేశారు. ఇందులో లుమినోస్ బిల్డర్స్ చౌడేష్ 2,10,116 రూపాయలు, వెంకటేశులు 1,50,016 రూపాయలు, నారాయణస్వామి 1,00,116 రూపాయలు, సైకిల్‌షాపు నాగరాజు 51,116 రూపాయలు, తిప్పారెడ్డి 20 వేల రూపాయలు, పోతప్ప 20 వేల రూపాయలను కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలయాల్లో ప్రత్యేకపూజలు



**హిందూపురం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :** మాఘమాసం మొదటి సోమవారం పురస్కరించుకుని పట్టణంలోని శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో సా ్వమివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా పట్టణంలోని శివాలయాలు, వివిధ ఆలయాల్లో మాఘమాసం పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాలకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధానికి సహకరించండి

**హిందూపురం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న కమీషనర్

ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధానికి ప్రతి ఒక్కరు సహకరించాలని హిందూపురం మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కోడెల వెంకటేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నెంబర్ 65,75 నిబంధనల మేరకు ఈ నెల 26నుండి ప్లాస్టిక్ ఫ్లెక్సీలను పూర్తిగా నిషేధించడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు తీసుకొచ్చిన జిఒ నిబంధనల మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతరులు ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధించి సహకరించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్‌ఫ్లెక్సీలు ప్రదర్శిస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# విఆర్ఎ కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న వేణు, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

**వరిగి, జనవరి 23 ప్రభాతవార్త :** మండలంలోని బీచుగానిపల్లి విఆర్ఎ గంగాధరప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతున కుటుంబ సభ్యులకు దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వేణుగోపాల్‌రావు, తహశీల్దార్ సౌజన్యలక్ష్మిలు సోమవారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలను అందచేశారు.

# భేటి బచావో భేటీ పడావో

## -ఆడపిల్లను రక్షిద్దాం - ఆడపిల్లను చదివిద్దాం -సిడిపిఒ రెడ్డి రమణమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఒ

**గోరంట్ల, జనవరి 23 ప్రభాతవార్త**

భేటి బచావో భేటి పడావో (ఆడపిల్లను రక్షిద్దాం – ఆడపిల్లను చదివిద్దాం) బాలల హక్కుల పరిరక్షణ – అవగాహన సదస్సు సిడిపిఒ రెడ్డి రమణమ్మ ఆధ్వర్యంలో ఖాజాపురంలో అంగన్‌వాడి కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా మందలపల్లి జెడ్‌పిహెచ్ పాఠశాల కిషోరబాలికలతో పాటు వారి తల్లులకు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ కిషోరబాలికలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి సమాజంలో తమను తాము ఎలా రక్షించుకోవాలి , బాల్య వివాహాలను ఎలా అరికట్టాలి, బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలకు జరిగే నష్టాల గురించి, చదువు యొక్క ప్రాముఖ్యతను, ఉపయోగాలను, ఆడపిల్లలపై వివక్ష తగదని తల్లులు ఆడపిల్లలు పట్ల, వారి ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుశీలసౌభాగ్యవతి, శాంతి, రజిత, మందలపల్లి, కొండాపురం అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహం చేసుకున్న యువకుడు, సహకరించిన మరో ఇద్దరు అరెస్టు

## -రిమాండ్‌కు ఆదేశించిన మేజిస్ట్రేట్

**ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో 8వ తరగతి చదువుతున్న 12 ఏళ్ల బాలికను పెళ్లి చేసుకున్న అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే యువకుడితోపాటు వీడియోలు చిత్రీకరిస్తూ పెళ్లికి సహకరించిన నెట్టికల్లు, కేశవలను గ్రామంలో అరెస్టు చేసినట్లు ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సోమవారం తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారన్నారు. ఈనెల 18 నుంచి బాల్య వివాహం వీడియో వైరల్‌గా మారగా 20వ తేదిన గ్రామ వీఆర్ఓ రాధమ్మ పిర్యాదు మేరకు బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 కింద నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

04ATP23_04ATP23.qxd 23-01-2023 PM 10:50 Page 1



# నియంతృత్వ పోకడలు చేపడితే కాలగర్భంలో కలిసిపోతావు

## - జగన్‌మోహన్‌రెడ్డి తస్మాత్ జాగ్రత్త - ప్రభుత్వ డొల్లతనం మోసాలను కప్పిపుచ్చేందుకే జీవో నెంబర్ 1
## - శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె ఫైర్

పెనుకొండ, జనవరి 23 ప్రభాతవార్త

నియంత్రృత్వ పోకడలు చేపడితే కాల గర్భంలో కలిసిపోతావు.. తస్మాత్ జాగ్రత్త జగన్‌మోహన్‌రెడ్డి అంటూ శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి మండిపడ్డారు. పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బ ంగా ఆయన మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి మోసాలు, ప్రభుత్వ డొల్లతనాన్ని కప్పిపుచ్చేందుకే జీఓ నెం.1 తీసుకొచ్చారన్నారు. జగన్‌రెడ్డి పేద ప్రజలకు సంక్షేమం పేరుతో చేస్తున్న మోసాలు, మోసకారి సంక్షేమ పథకాలు, ప్రభుత్వ దల్లతనం, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరే కత బయట పడుతున్నాయనే అక్కసుతో, కక్షపూరితంగా ప్రతిపక్ష పార్టీలపై వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలుగు దేశం ప్రభుత్వం 5 ఏళ్ల పాలన లో 19 లక్షల పెన్షన్లు పెంచితే జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో కేవలం 10 లక్షల పెన్షన్లనే పెంచారన్నారు. తెలుగు దేశం ప్రభు త్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లు, వైసీపీ ప్రభుత్వం బడ్జెట్‌ను పోలిస్తే జగన్‌రెడ్డి ఇప్పటికీ 38 లక్షలు పెన్షన్లు పెంచాల్సి ఉందని ఆయన వివరించారు. పేదలను ఉద్ధరించే వాడిలా రాజమండ్రి సభలు, రోడ్‌షోలు పెట్టి కలరింగ్ ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలకు పూర్తిగా ద్రోహం చేస్తూనే ఉందని ఈ ద్రోహాలను చంద్రబాబు తన రోడ్‌షోలు, బహిరంగ సభల్లో బయట పెడుతున్నారని జగన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైందన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వ లేకపోతున్నారన్నారు. చంద్ర బాబు రోడ్‌షోలు, బహిరంగ సభలు, జనవరి 27న నారా లోకేష్ పాదయాత్రలను ఆపాలనే దురుద్దేశ్యంతో కందుకూరు, గుంటూరు ఘటనలను ఆధారంగా చేసుకుని జీఓ నెంబర్ 01ను తెరపైకి తెచ్చారన్నారు. ఈ జీవోను తీసుకురావడానికి జగన్ సర్కార్ 11 మంది పేదవాళ్లను కుట్రపూరితంగా హత్య చేసి ఆ నెపాన్ని చంద్రబాబుకు ఆపాదిస్తూ దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఈ ఘటనల్లో వైసీపీ కుట్రకోణం దాగి ఉందని దీనిని సిబిఐతో లోతుగా విచారణ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో న్యాయస్థానాలను కూడా జగన్‌రెడ్డి నిషే దించినా ఆశ్చర్యం అవసరం లేదని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూస్తున్నారని, ప్రజా సమస్యలపై ప్రతి పక్షాలను నిరసన తెలియజేసే హక్కు లేదా....? అని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉం డగా స్వేచ్ఛగా 3,648 కిలోమీటర్లు, 341 రోజులు పాదయాత్ర చేస్తే చంద్ర బాబు ప్రభుత్వం పూర్తిస్థాయి భద్రత కల్పించిందని అది చంద్ర బాబు ప్రభుత్వం గొప్పతనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్న ప్పయ్య, రొద్దం నరసింహులు, కేశవయ్య, వెంకట రాముడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బికె.పార్థసారధి

# తెలుగు దేశంతోనే నగరాభివృద్ధి సాధ్యం

## - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి - ఘన స్వాగతం పలికిన కాలనీ వాసులు

అనంతపురం అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త

.తెలుగు దేశం ప్రభుత్వంతోనే నగరాభివృద్ధి సాధ్యమని, ఈ నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. సోమవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలోభాగంగా రాజీవ్‌కాలనీ, రిక్షాకాలనీ, రామయ్య కాలనీ, పొట్టి శ్రీరాములు కాలనీ, కళాకారుల కాలనీలలో పర్యటించారు. స్థానిక కాలనీవాసుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. మా కాలనీ సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదని ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. గతంలో ఈ కాలనీలో 800 ఇల్లు ఇచ్చామని, తెలుగు దేశం ప్రభుత్వం రాగానే మిగిలిన ప్రజలకు ప్రభుత్వ స్థలం కొని అయినా ఇల్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి చేశాను ఓటు ఎందుకు వేయలేదని ప్రజలను అడిగారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో నగరంలో చిన్నపాటి అభివృద్ధి అయినా జరిగిందా అన్నారు. ఈ కార్యక్రమంలో దేవళ్ల మురళీ, నగర అధ్య క్షులు మారుతి కుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దష్ నాగరాజు, అధికార ప్రతి నిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మీప్రసాద్, వాణిజ్య విభాగం కార్యదర్శి కూచిహరి, టిడిపి నగర అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న, కురుబ యాదవ సమన్వయకర్త బుల్లె శివబాల, నగర కార్యదర్శి ముక్తియార్, నటేష్‌చౌదరి, చంటి, బొమ్మినేని శివ, రాయల్ రఘు నాథ, నబి రసూల్, వడ్డే పరుశురాం, నిజాం, సున్నం శ్రీనివాసులు, రామ కృష్ణ, వెంకటేష్, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, శశికళ తదితరులు పాల్గొన్నారు.




ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మాట్లాడుతున్న ప్రభాకర్‌చౌదరి

# నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నల్లచెరువు, జనవరి 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నూతన పాలకమండలి ప్రమా ణ స్వీకారోత్సవంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొనడం జరిగింది. శ్రీ పాల పాటి దిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నూతన పాలకమ ండలి చైర్మెన్‌గా డి.భాస్కర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు సి.సూర్య నారా యణ, ఎస్ జానకమ్మ, పి. అంజినమ్మ, ఎం అరుణమ్మ, ఎస్ ఉమాదేవి, జి. గోవిందరెడ్డి, ఎక్స్ అఫ్షియో మెంబర్‌గా కే. ఆంజనేయదాస్ చేత ఆలయ కార్య నిర్వాహణా ధికారి రామాంజినేయులు దేవాలయ శాఖ ఇన్స్‌పెక్టర్ నరసింహరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. పాలక మండలి సభ్యులు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తమపై ఉంచిన నమ్మ కాన్ని ఎల్లవేళలా నిలబెట్టుకుంటామని, శ్రీపాల పాటి దిన్నె ఆంజనేయ స్వామి దేవస్థానం యొక్క అభివృద్ధికి అందర్ని కలుపుకొని, ఒకరికొకరి సమన్వయంతో ముందుకెళ్తామని తెలియ జేశారు. ఈ సందర్బంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ముందుగా గత ఏడాది శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం యొక్క అభివృద్ధిని ముందుకు తీసుకెళ్ళిన మాజీ చైర్మెన్ ఆనంద్‌రెడ్డిని మరియు వారి పాలక మండలి సభ్యులను అభినం దించారు. దేవస్థానం ఎండోమెంట్‌లో చేరిన తర్వాత రెండవ పాలక మండలి ని నేడు ఏర్పాటు చేసుకుంటున్నామని, పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకరం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. గతంలో ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి ఎంతో ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి ఎంతో కృషి చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అంతకుమించి ఈ పాలక మండలి కూ డా నిరంతరం దేవస్థాన అభివృద్ధికి తోడ్పడుతూ మరిని ్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, వాటికి సంబంధించిన సహాయ సహకారాలు మా నుండి ఎల్లవేళలా పాలక మండ లికి ఉంటాయని తెలియ జేశారు.

ఆలయ ప్రాంగణంలో గ్రానైట్ నిర్మాణానికి తగు చర్యలు తీసుకో వాలని కార్య నిర్వహణా అధికారిని సూచించారు. శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి యొక్క ఆశీర్వాదాలు ఎల్లవేళలా ప్రజలందరికి ఉండాలని, వారి ఆశీస్సులతో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి ఆలయాన్ని అభివృద్ధి పరుస్తామని తెలియజేస్తూ మరొక్కసారి నూతన మాలకమండలి సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పిపి రమణారెడ్డి, జెడ్పిటిసి బసిరెడ్డి అనిత విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ పంఛ రత్నమ్మ ఉత్తన్న, ఎంపిటిసి సిమియా రఫీ, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల చైర్మెన్‌లు, వైస్ చైర్మెన్‌లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేయిస్తున్న దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ నరసింహరాజు



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి



ప్రమాణ స్వీకారం చేస్తున్న దేవరింటి భాస్కర్‌రెడ్డి

# మహనీయుల చరిత్ర మరువలేనిది

## - నేటి యువత స్వాతంత్ర్య యోధులను ఆదర్శంగా తీసుకోవాలి
## - బిజెపి యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్

అనంతపురం సిటీ, జనవరి 23 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సాధనలో మహనీయులు చేసిన పోరాటాలు మరువలేనివని నేటి యువత వారిని స్పూర్తిగా తీసుకోవాలని బిజెపి యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రమోహన్ సూచించారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని యువ మోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో మోదీ కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహించారు. నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రమోహన్, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి గంగినేని రాజేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా యువమోర్చ అధ్యక్షులు అశోక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్ల తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా మహనీయులను స్మరించుకుంటూ యువ మోర్చ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి నరేం ద్రమోదీ సూచనల మేరకు అనేక కార్యక్రమాలను చేపట్ట డం జరుగుతోందన్నారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా కబడ్డీ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్ర మాల వల్ల యువతలో స్వాత ంత్ర్య సమర యోధుల చరిత్రను స్మరించుకునే అవకాశం ఏర్ప డు తుందని తద్వారా వారిలో దేశ భక్తి పెంపొందుతుందన్నారు. ఈ టోర్నమెంట్‌లో దాదాపు 50 జట్లు పాల్గొనగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెండు రోజుల పాటు కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులురత్నమయ్య, రామచంద్రయ్య, లలిత్ కుమార్, సూర్యప్రకాష్, రాజేష్ యాదవ్, అంజిబాబు, అశోక్ రామచంద్రయ్య, రాజశేఖర్, మేఘనాథ్, చంద్రకళ, రంజిత్‌నాయక్, రాజా, రామేగౌడ్ పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్

# జననం తప్పా మరణం లేని నేత నేతాజీ సుభాష్‌చంద్రబోస్

## - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, జనవరి 23 ప్రభాతవార్త

జననం తప్పా మరణం లేని మహోన్నత నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ మాత్రమేనని నగర మేయర్ మహ్మద్ వసీం కొనియాడారు. సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతో కలిసి నేతాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. చరిత్రలో జయంతి తప్ప, వర్ధంతి లేన్ని మానీ యుడు, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. యువతలో స్వాతంత్ర్య పోరాట స్పూర్తిని నింపిన మహనీయున్ని నేటి యువత ఆద ర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సైఫుల్లాబేగ్, అనిల్‌కు మా ర్‌రెడ్డి, సంపంగి రామాంజినే యులు, అభూసాలెహా, సుజా త, లాలూ, ఎస్ఈ నాగమో హన్, నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, దాదు, సాకే కుళ్లాయిస్వామి, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, డీఈ నరసింహులు, ఎసిపి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

# ఉగాదిలోపు హౌసింగ్ లక్ష్యాలను పూర్తీ చేయండి

## - గడపగడపకు మన ప్రభుత్వం సమస్యలను వెంటనే గ్రౌండింగ్ చేయండి
## - జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:

ఉగాది పర్వదినం నాటికి హౌసింగ్ అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి 174 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ మేరకు పుట్టపర్తి కలెక్టరేట్ నుండి కలెక్టర్ డిఆర్ఓ కొండయ్యతో కలిసి ప్రభుత్వ ప్రధాన్యత భవనాలు, ఉపాధి హామీ, హౌసింగ్, గడపగడపకు మన ప్రభుత్వం, తదితర అంశాలపై ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, హౌసింగ్ అధికారులు ఇతర క్షేత్ర స్థాయి సిబ్బందితో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేదలందరికీ ఇళ్ళు కింద ఉగాది నాటికి 10,750 ఇళ్ళ నిర్మా ణాలను పూర్తి చేయాలని, జిల్లాకు నిర్దేశించిన లక్ష్యంను ఎట్టి పరిస్థితుల్లో చేరుకోవాలన్నారు. ఈ నెల 23 నాటికి చేరుకోవాల్సిన లక్ష్యాన్ని ఇంకా చేరుకోలేదని, అలక్ష్యం పకిరాదన్నారు. వేగంగా ఇళ్ళ నిర్మాణాలు జరిగేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం క్రింద గుఋర్తించిన 1,195 పనులకు 1,072 పనులు మంజూరు కాగా, 913 పనులు గ్రౌండింగ్ జరగాయని, 159 కేసులు ఇంకా గ్రౌండ్ కాలేదన్నారు. అక్టోబర్‌లో చేయాల్సిన పనులు ఇంకా గ్రౌండ్ చేయలేదని, వెంటనే మున్సిపల్ కమీషనర్లు అర్బన్‌లో పెండింగ్‌లో ఉన్న 48 పనులను వెంటనే గ్రౌండ్ చేయించాలన్నారు. నవంబర్‌కు సంబంధించి 38 పనులు డిసెంబర్ నెలకు సంబంధించి 41 పనులు, పెండింగ్‌లో ఉన్నాయని, మరో 107 పనులు టెక్నికల్ శాంక్షన్ మంజూరయ్యాయన్నారు. త్వరితగతిన పనులు గ్రౌండ్ చేయాలన్నారు. వైఎస్ఆర్ శాశ్విత భూ హక్కు భూ రక్ష పథకం క్రింద భూ హక్కు పత్రాలు 897 వచ్చాయని, ఇందులో 668 పంపిణీ చేసి ఈ కెవైసి చేయించారని, మిగిలినవి పంపిణీ చేసి ఈ కెవైసి పూర్తి చేయాలన్నారు. 26వ తేదిన నిర్వహించే 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి అవార్డులు అందించేందుకు అన్ని శాఖలు వివరాలు వెంటనే పంపించాలన్నారు. ఆ గ్రీవెన్స్‌లకు సంబంధించి ఏ రోజుకారోజు పరిశీలన చేసి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలకు సంబంధించి గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీని క్‌లు, తదితర ప్రాధాన్యత ప్రభుత్వ భవనాలను ఈ నెలాఖరులోగా పూర్తయ్యే దశ లో ఉన్న నిర్మాణాలను వెంటనే పూర్తీ చేయాలన్నారు. ఇంకా మొదలు కాని వాటిని వెంటనే మొదలుపెట్టాలని, పూర్తయ్యే దశలో ఉన్నవి వెంటనే పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణాలు పూర్తయ్యాక స్టేజి మార్పు చేయాలని, ఆలస్యం లేకుండా బిల్లులు అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, డ్వామా పిడి రామాంజినేయులు, పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్‌బాషా, డిసిఓ కృష్ణానాయక్, చేనేత జౌళి శాఖ ఎడి రమేష్, సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి, ఆరోగ్యశ్రీ అధికారి యల్లప్ప, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



స్పందన అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

# 140వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

నంబులపూలకుంట, జనవరి 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ధనియానిచెరువు గ్రామ సచివాలయం పరిధిలోని గోవిందరాజులపల్లి, ముండ్లవారిపల్లి గ్రామాల నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపు మన ప్రభుత్వం కార్యక్రమాని సోమవారం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు పూలమాలలు హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు వచ్చిన కొన్నిసమస్యలు పొజిషన్ సర్టిఫికెట్ ఇపి ్పంచాలని ఎమ్మెల్యేను కోరగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాము కాబట్టి అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని విఆర్ఓను ఆదేశించారు సిమెంట రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేను కోరగా అవసరమైన చోట సిమెంట్ రోడ్లు వేయుటకు ఎస్టిమేట్ సిద ంగా చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు ఆదేశించారు. అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత తహసిల్దార్‌తో మాట్లాడి అనుభవంలో ఉండి అర్హత కలిగిన ప్రతి క్కొరికి అసైన్మెంట్ కమిటీలో పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ధనియానిచెరువు గ్రామసచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా, వైద్యంలకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి నాడు నేడు కార్యక్రమం ద్వారా కార్పోరేట్‌స్థాయి వసతులను కల్పించి కనీవినీ ఎరుగని రీతిలో మార్పులు తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని అందుబా టులోకి తీసుకొచ్చి ప్రతిపేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. గ్రామీణ స్థాయిలో హెల్త్ సెంటర్‌లను ఏర్పాటుచేసి ప్రాథమిక వైద్యాన్ని గ్రామీణ ప్రాంతం లోకి అందుబాటులోకి తీసుకొ చ్చారన్నారు. సచివాలయ వ్య వస్థల ద్వారా వాలం టీర్‌లతో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్దిదారునికి సంక్షేమ ఫలాలను ఇంటి వద్దకే చేరవే యడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి జనరం జకమైన పాలనను చేపట్టిన జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాము, వైస్ ఎంపిపి ఇస్లావత్ గోవింద్ నాయక్, సర్పంచ్‌లు దిల్షాద్, అల్ల బక్షు, మునీశ్వర్ నాయుడు, హరినాథ్‌రెడ్డి, శ్రీరాములు, తిరుమలప్ప నాయుడు, ఎంపిటిసిలు గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి, తిమ్మారెడ్డి, కోఆప్షన్ సుబహాన్, ఆర్‌బికే చైర్మెన్ ఆదిరెడ్డి, గంగిరెడ్డి, వాటర్ షెడ్ చైర్మెన్ కృష్ణారెడ్డి, భయారెడ్డి, ఓబుల్‌రెడ్డి, డీలర్ లక్ష్మినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు శివారెడ్డి, రాజారెడ్డి, మాజీమార్కెట్ యార్డ్ చైర్మెన్ రాఘవయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయ రామిరెడ్డి, రంగంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, కృష్ణారెడ్డి, సోషల్‌మీడియా సోదరులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు తదితర వైకాపానాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను గజమాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

# స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ప్రజలకు విజ్ఞప్తి

అనంతపురం న్యూటౌన్, జనవరి 23 ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజలు 118 పిటీషన్లు అందజేశారు. ప్రతీ పిటిషనర్‌తో జిల్లా ఎస్పీ ముఖా ముఖిగా మాట్లాడి సమస్యలను లోతుగా విన్నారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు, చిన్నచిన్న వివాదాలు తదితర సమస్యలను విన్నవించారు. చట్టపరిధిలో సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికా రులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. దేవాచారిటబుల్ ట్రస్టు సహకారంతో పిటీషనర్లు, వారి సహాయకులకు రుచికరమైన ఉచిత భోజనం సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.



పిటీషనర్ల సమస్యలను వింటున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

# స్పందనలో 45 అర్జీలు

పుట్టపర్తి, జనవరి 23, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని ఎస్పి కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం నందు 45 అర్జీలను శ్రీసత్య సాయి జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ స్వీకరించారు. అర్జీదాల సమస్యలను సావధానంగా విని సంబంధిత అధికారులకు నిర్ణీత సమయం లోగా పరిష్కరించాలని సిఫార్సు చేశారు. స్పందన అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం కూడదని, చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. అలాగే చోరీకి గురైన 5 సెల్‌ఫోన్‌లు రికవరీ జరగగా వాటిని పోగొట్టుకున్న బాధితులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు ఎఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, సిఐ రవీంద్రా రెడ్డి, టెక్నికల్ ఆర్‌ఎస్ఐ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్

# త్వరలో ఏపిడబ్ల్యూజె జిల్లా మహా సభలు



జిల్లా మహా సభలపై మాట్లాడుతున్న జర్నలిస్టులు

అనంతపురం, జనవరి 23 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా మహా సభలు త్వరలోనే జరపాలని యూనియన్ నేతలు నిర్ణయించారు. ఇవాల అనంతపురం ప్రెస్‌క్లబ్ నిర్వహించిన యూనియన్ ప్రతినిధుల సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. మహా సభల నిర్వహణ, భవిష్యత్ కార్యచరణపై ఇవాళ జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో యూనియన్‌ను బలోపేతం చేస్తూ భవిష్యత్తులో జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరపాటు సాగించాలని ఈ సందర్భంగా తీర్మానించారు. మహా సభల నిర్వహణపై జరిగిన చర్చలో పలువురు తమ అభిప్రాయాలను వెల్లడిఒచారు. యూనియన్‌కు సంబంధించిన అన్ని పత్రికలు, టివిల బ్యూరోలు, యూనియన్ ముఖ్య నేతలు, సభ్యుల అందరి సహకారంతో ముందకు వెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలోసీనియర్ జర్నలి స్టు మార్కొండేయులు, ఆనంద్‌వర్ధన్, కెపి కుమార్, వార్తబ్యూరో ఇన్‌చార్జ్ భోగేశ్వర్‌రెడ్డి, విశాలాంధ్ర బ్యూరో ప్రదీప్‌రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మహ్మద్ రసూల్, పయ్యావుల ప్రవీణ్, చౌడప్ప, పట్టుపోగుల రామాంజినేయులు, చల్లా నవీన్‌కుమార్, పులిశెట్టి చలపతి తదితరులు పాల్గొన్నారు.

# ఏ తల్లీ జన్మనిస్తూ మరణించరాదు - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), జనవరి 23, ప్రభాతవార్త

ప్రతి గర్భిణీ దూర ప్రాంతాలకు రెఫర్ చేయకుండా సంబంధిత ఆసుపత్రులలో కాన్పులు జరిగే విధంగా చూడాలని, ఏ తల్లీ బిడ్డకు జన్మనిస్తూ మరణించ రాదని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ జిల్లా వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు గత మూడు నెలల్లో మాతృశుశు మరణాలపై పుట్టపర్తి, అమరాపురం, తలుపుల, కదిరి రూరల్, గోరంట్ల, హిందూపురం, ఓడిసి మండలాలకు సంబంధించి మాతశిశు మరణాలపై కలెక్టర్ బసంత్‌కుమార్ వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షించారు. పుట్టపర్తి మండలం రాచు వారిపల్లి, వెంగళమ్మచెరువు, బొంతలపల్లి, అమరాపురం మండలంలో అగ్రహారం, తలుపుల మండలం తురకవాండ్లపల్లి, కదిరి రూరల్‌లో చీపల మడుగు, గోరంట్ల మండలాలకు చెందిన ఆరు శిశుమరణాలు, హిందూపురం మండలం ముదిరెడ్డిపల్లి, హిందూపురం పట్టణం, ఓడిసి మండలం గుంజువారిపల్లి మూడు మాతృ మరణాల మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై ఖచ్చి తంగా క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని, మాతృసంరక్షణ సేవలు 12 వారాల్లోపు గర్భిణీల నమోదు, అత్యధిక ప్రమాద సంకేతాలు కలిగిన గర్భిణీ స్త్రీని త్వరగా గుర్తించి వారికి వైద్యసే వలు అందించాలని తెలిపారు. రాబోయే మూడు నెలల సమీ క్షా సమావేశంలో సంబం ధిత డాక్టర్ ఖచ్చితంగా నివేదిక తో హాజరు కావాలని వైద్య సిబ్బ ందిని హెచ్చరించారు. ముఖ్య ంగా క్షేత్ర స్థాయిలో వైద్య ఆరో గ్య శాఖ, ఐసిడి ఎస్ సిబ్బంది సమతుల్యంతో పని చేసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఫ్యామిలీ డాక్టర్ విధా నంతో ఇంటింటా వైద్య సేవలు అందిస్తూ మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా నివారిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఓడి తిప్పేంద్ర నాయక్, డిఐఓ కృష్ణయ్య, గైనకా లజిస్ట్ డాక్టర్ విజ యలక్ష్మి, చిన్నపిల్లల డాక్టర్ నజీర్, ఐసి డిఎస్ పిడి లక్ష్మికుమారి, సంబంధిత అధికారులు, సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

# ఏ వస్తువైనా బిఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:

భారత ప్రభుత్వం అందిస్తున్న అన్ని సర్వీసులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ కోరారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ తరపున బిఐఎస్‌లో పొందుపరచిన స్టాండర్డ్స్ వివరించేందు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో బిఐఎస్‌విజయవాడ జాయి ంట్ డైరెక్టర్ సుజాత, రమాకాంత్ సాగర్‌లు ఇండియన్ స్టాండర్డ్స్ గురించి నాణ్యతా ప్రమాణాలు ఎలా అభివృద్ధి చేసుకోవాలి, బిఐఎస్ ప్రమాణాలు, ప్రొడెక్ట్ సర్టిఫికేషన్, నాణ్యత తదితర వాటిపై ఓరింటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్య, ఆరోగ్యం తదితర శాఖలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎలాంటి అవరం ఉన్నా అవసరమైన సహకారం అందించడం జరుగుతుందన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అందించిన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క వస్తువు యొక్క నాణ్యాతా ప్రమాణాలు తెలుసుకునేందుకు ఈ అవగాహన సదస్సు ఉపయోగపడుతుందన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వంశీకృష్ణ, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, డిఎంహెచ్ఓ కృష్ణారెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్‌బాషా, ఐసిడిఎస్ పిడి, హౌసింగ్ పిడి చంద్రమౌళిరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, డిఎఫ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఎపిఐఎస్ఎస్‌డిపి అబ్దుల్ ఖయ్యూమ్, జిల్లా గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, ఎఫ్ఎస్ఓ రామచంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.